


## ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్

# FCN హోమ్

### షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

స్వలాభాపేక్ష లేకుండా సమాజసేవే పరమార్థంగా దీనజనుల సంరక్షణ కోసం ఆవిర్భవించింది FCN. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఈ ఆశ్రమంలో 100 మంది పేద వృద్ధులకు, దివ్యాంగులకు, ఉచిత సేవలను అందించడమే మా ప్రధాన ఉద్దేశ్యం. అమెరికాలోని మా మిత్రులు, దాతలు అందించిన సహాయ సహకారాలతో హైదరాబాదు మహానగరానికి 50 కి.మీల దూరంలో షాద్‌నగర్ సమీపంలో 6 ఎకరాల విస్తీర్ణంలో ఆరోగ్యకరమైన వాతావరణంలో FCN హోమ్ ఎంతో కష్టపడి నిర్మించి, జనవరి 2019లో ప్రారంభించామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.

భగవంతుడు మాకు కలిగించిన ప్రేరణతో గత 20సం॥ల నుండి సమాజసేవలో అలుపెరగకుండా ముందుకు సాగుతూ దిక్కులేని వారికి, నిర్భాగ్యులకు అండగా వుండాలని ఈ FCN హోమ్ భవన సముదాయాన్ని నిర్మించడం జరిగింది.

మాకు తెలిసిన మార్గాలలో తీవ్రంగా అన్వేషిస్తూ దాతలు అందించిన సహాయాన్ని అణాపైసలతో లెక్కచెబుతూ ప్రేమ, కరుణలతో నిస్వార్థంగా సేవ చేస్తున్న మాకు చేయూత నివ్వండి. సమాజ సేవలో మీ వంతు సహాయ సహకారాలను అందించండి. విధివంచితులను ఆదుకోండి. పొరుగు వారిని ప్రేమించుటలో మీ వంతు బాధ్యతను తీసుకోండి. మానవత్వాన్ని చాటండి.

పెళ్ళిరోజు, పుట్టిన రోజు మరియు ఇతర వేడుకల సందర్భంగా వస్త్రదానం, అన్నదానం చేయదలచిన దాతలను ఆహ్వానిస్తున్నాము. మీ కుటుంబ సమేతంగా వచ్చి స్వయంగా ఈ కార్యక్రమములో పాల్గొని వెలకట్టలేని అనుభవాన్ని పొందగలరు. దాతలు క్రింద కనపరచిన ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

సామాజిక స్పృహకలిగిన యువత, ఉద్యోగులు, బాధ్యతలు దించుకున్న విశ్రాంత ఉద్యోగులు సేవాభిలాష కలిగిన సహృదయులు ముందుకు రండి. మీకు చేయాలని వున్నా, చేయలేని సమాజసేవను మా ద్వారా చేయండి. వృద్ధుల, అనాథల జీవితాలలో వెలుగు నింపండి.

సదా మీ సేవలో.....

**డాక్టర్ గీత, తోమాస్‌రెడ్డి చిత్తా**

FCN వ్యవస్థాపకులు

పూర్తి వివరాలకు ఫోన్ ద్వారా సంప్రదించండి. **T. శ్రీను: 70320 83054, M. ప్రభాకర్: 83330 97172, G. ప్రమోద్: 91609 12795**

# ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్

# ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం





**గ్రామీణ ప్రాంత యువతులకు చక్కని అవకాశం...**
**అందిస్తున్న గొప్పవరం.... ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం.**

అనివార్య కారణాల వలన మధ్యలోనే చదువు మానేసి ఇంటి వద్ద ఖాళీగా ఉంటున్న 18 నుండి 25 సం॥ల లోపు వివాహం కాని అమ్మాయిలకు మరియు వితంతువులకు, ఉచిత భోజన వసతులతో కుట్టు, ఎంబ్రాయిడరీ మరియు వివిధ చేతి వృత్తులలో శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధిని పొందడానికి FCN హోమ్‌లో ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయబడింది.

ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ (FCN) స్వీయ పర్యవేక్షణలో పూర్తి సంరక్షణలో సాగే ఈ ఉచిత వృత్తి విద్యా కోర్సుల శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరుచున్నాము. ఈ శిక్షణా కాలంలో వ్యక్తిత్వ వికాసము, కుటుంబ జీవనము, వివాహము మొదలైన జీవన నైపుణ్యాలను నిపుణులైన వారిచే నేర్పించబడును. ఆసక్తిగల యువతులు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

## కావలసిన అర్హతలు ఇతర వివరాలు

1. కనీస విద్యార్హత 8వ తరగతి .
2. 18 సం॥ల నుండి 25 సం॥లలోపు వయస్సు కలిగిన చదువు మానేసిన అమ్మాయిలు.
3. శిక్షణా కాలం 6 నెలలు మాత్రమే (సెప్టెంబర్ నుండి ఫిబ్రవరి వరకు)
4. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉచితంగా కుట్టు మిషన్లు ఇవ్వబడును.
5. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 1వ తేది నుండి తరగతులు ప్రారంభం.

**రిజిస్ట్రేషన్ ఆఖరు తేది :**
**ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేది**

## ఉచిత గ్రహణమొర్రి ఆపరేషన్లు

గ్రహణమొర్రి బాధిత చిన్నారుల మోములో చిరునవ్వులు చిందించడానికి యఫ్.సి.ఎన్. సంస్థ ఉచిత ఆపరేషన్లు హైదారాబాద్‌లోని "జి.యస్.ఆర్. హాస్పిటల్"లో చేయిస్తున్నారు. అంతేకాక వారికి రాను పోను ప్రయాణ ఖర్చులతో పాటు ఉచిత భోజన వసతి కల్పిస్తున్నారు. గత 7 సంవత్సరాలుగా 1500 మందికిపైగా "గ్రహణమొర్రి" బాధిత చిన్నారులకు ఆపరేషన్లు చేయించి వారి ముఖాలలో చిరునవ్వులు నింపారు. ఈ గొప్ప కార్యాన్ని అందరికి తెలిపి సహకరించగలరని మనవి చేస్తున్నాము.

**B. Mahesh**



Before After

*పూర్తి వివరాలకు ఫోన్ ద్వారా సంప్రదించండి :* **M. ప్రభాకర్ : 83330 97172, T. శ్రీను : 70320 83054**